# తలలునున్నైన

## శ్రీ అవసరాల రామకృష్ణారావు

'ఏమమ్మా శకుంతలా, ఏం చేస్తున్నావ్,'

'రండమ్మా మాణిక్యమ్మగారూ...... యిదుగో గోంగూర ఒలుస్తున్నాను. మొన్న మా ఆడబడుచు గుంటూరునుంచి వస్తూ యిది యింత దెచ్చి పడేశారు. మావారు గోంగూర పచ్చడంటే చెవి గోసుకుంటారు. ఏదో యింత పచ్చడి పెట్టేస్తే ఎప్పుడే ఆదరువు లేకపోయినా అంత యిబ్బంది ఉండదు'

'మరే నేనూ ఒలవనా?'

'వద్దండీ, పెద్దలు మీ కెందుకంత శ్రమ.'

'ఆ. శ్రమ కే ముందమ్మా, సరే, యీ మధ్య ఏమిటి సంగతులూ?'

'ఈమధ్య పెద్ద గొడవే జరిగిపోయిందండోయ్.'

'ఏమిటది?'

'అదే, వినండి చెబుతాను... మాయింటికి మూడిళ్లవతల ఓ తల మాసిన ఆవిడా, ఆవిడకి ఓ కూతురూను. వారికీ నాకూ యీమధ్యనే కలిసింది లెండి'

'ఎలా కలిసిందీ?'

'ఆవిడ కూతురికి అప్పుడప్పుడు గుండెల్లో నొప్పి వస్తూంటుందిట. మీ అన్నయ్య మందు లిస్తూంటారు గదూ, ఎవరో చెబితే విని, ఆ వెధవావిడ, అదే సుబ్బమ్మగారు, ఓనాటి దీపాలెట్టే వేళ మాయింటికి చక్కా వచ్చింది. మీ అన్నయ్య మందు లిస్తూండే వారు. ఏ మందులూ యింత బాగా త్వరగా పని చెయ్యలేదని సుబ్బమ్మగారు నాలుగు రోజులపాటు మందులు పట్టుకెళ్ళిందండోయ్—మీఅన్నయ్య ఏదో లేనివారు గదా అని దమ్మిడీ అడగలేదు సుమండీ... ఇలా వెడితే బాగానే ఉండును—'

'ఏం జరిగిందీ?'

'అప్పుడూ, యిప్పుడూ కట్టింది అంతా మొత్తం రెండొందలదాకా యీ మధ్య మాకు వడ్డీ వచ్చింది. అలా వాడేస్తే 'పులుసూ, బెల్లం' కింద అయిపోతుందని వీధివైపు ఓ గది కట్టిద్దామనుకొన్నాం— అన్నీ మా యింట్లోనే ఉన్నాయి గాని 'పార' మాత్రం లేకపోయింది. అప్పుడు పోనీ మనవాళ్ళేగదా అని సుబ్బమ్మగారికి, కబురు పెట్టేను'

'పార పంపించిందా?'

'పంపించకపోయినా బాగానే ఉండును. వెంటనే పంపించింది. పంపించిన పావుగంటకు ఆవిడొచ్చి మందు తీసుకువెళ్ళింది. ఆవాళ్లా కూలివాళ్లు పని చేశారు. ఆ సాయంకాలం అయేసరికి పార కనపడలేదు'

'ఏమైందీ?'

'ఏమో, అదే తమాషా! మూడేళ్ళనుంచి పని చేస్తున్నారు. మా పనివాళ్లను అనుమానించవలసిన పని లేదు'

'మరేమైనట్లు?'

'ఏమో, అది మొదలు—మాణిక్యమ్మగారూ, మీరు నమ్మతారో నమ్మరో గాని గంటకు పదేసి కబుర్లు—'మా పారేది? మా పారేది?' అనుకుంటూ...యిదేం' వెండా, బంగారమా చెప్పండి మేము దాచేసుకోడానికి?'

'ఎంతమాట?'

'మేమా, ఖర్చులు ఎక్కువైపోయి— ఆనెల గడవకే యిబ్బంది పడుతూంటే... గడీగడీకి యిదో కబురా? నాకు వళ్లుమండి 'సుబ్బమ్మగారూ, మేమేం మరోలాంటి మనుషులం కాదు. కొద్దిగా యిబ్బందిలో ఉన్నాం...చేతికి సొమ్ముఅందుకురాగానే మధ్య గదీ అదీ కట్టించి తడిసి మోపుడై యివ్వడానికి సొమ్ము లేకపోయిందిగాని, మేమేం ఉంచేసుకుంటామా, త్వరలో మేమే మంచిది చూసికొనియిస్తాం వెళ్లండి' అన్నాను. పోవచ్చునా. మళ్లీ క్షణంలో వచ్చిందండోయ్,

అబ్బబ్బ! వింటున్న నాకే విసువేస్తోంది వచ్చి ఏమందీ?'

'వచ్చి, 'శకుంతలా, మళ్ళీ దొరకమంటే మాత్రం యింత భేషైన పార దొరుకుతుందిటమ్మా, యిలాంటి పార ఎలా యిచ్చావ్, ఏమంటూ యిచ్చావ్? అని ఆ మనిషి నన్ను నిలవనియ్యడం లేదంటే నమ్ము' అంది.'

"ఆ మనిషి' ఎవరమ్మా?"

'ఏమో,ఆ ఎదురుగుండానే ఉంటాడో దిగంబరస్వామి' ఎవరని చెప్పను? వాళ్లకూ వీళ్లకు ఏం సంబంధమో, సహాళసహైలూ చేస్తూ ఉంటాడు.'

'బాగుంది, అప్పుడు నువ్వేమన్నావ్?'

'మీ అన్నయ్య అప్పుడే లేచి మొహం కడుక్కుంటున్నారు. ఒళ్లుమండి ఆయనే మీ పార క్షణంలో కొని యిచ్చేస్తాం' అన్నాను. సరే అని ఊరుకోవచ్చా, మర్నాడు పొద్దున్న గిరుక్కున తిరిగొచ్చి 'అమ్మాయ్ - మా పార అందరిలాంటిది కాదు. అయిదు రూపాయలుంటే యిలా యియ్య సంతలో తప్ప అలాంటి పారలు దొరకవు' అంది. 'ఇంతోటి పారల కోసం అంత దూరం వెళ్లాలా? మీ కూతురి అధర ద్వారం విప్పతే ఒకటా రెండా అలాంటివి ముప్పై రెండు దొరకవూ?' అని మనసులో అనుకొని

'అయినా పారలో పెద్ద ప్రత్యేకత ఏమిటమ్మా?'

'ఏమో చూడండి ఆశ్చర్యం? అసలు పార రూపాయి పద్దాలుగణాలు సుమండీ మంచిదయితే-అంతా కలిపి మహా అవుతే రెండున్నర అవుతుంది. సహానికి సహం కమిషన్ బాగుందా?'

'అయితే నువ్వప్పుడేమన్నావ్?'

'ఏమంటానూ, 'అదేమిటి సుబ్బమ్మగారూ, అన్ని సార్లు అడుగుతారు? యీ తగులుకొన్నారు. జలకడిగేశాకంటే నమ్మండి.'

'మంచిపనిచేశారు, ఏమన్నారేమిటి?'

'ఒహాళ్ల కొహాళ్లు స్నేహాన్నిబట్టి అనేకం యిచ్చుకుంటాం, పుచ్చుకుంటాం, యింత రాద్ధాంత సిద్ధాంత మేమిటి? ఎందుకిచ్చావని అడగడ మేమిటి సబువు లేని మాట? అలా అయితే యిన్నాళ్లబట్టి దమ్మిడీఅయినా యివ్వకుండా మందులెలా పట్టుగెడుతున్నారు? అంతా మొత్తం పదిహేను పైమాటగా మందుల ఖరీదు అయింది. ఫీజు అయిదు. మొత్తం యిరవై. మీ పార ఖరీదు పోనీ మీరన్నట్టు అయిదు. మిగిలిన పదిహేనూ తెచ్చి యిలా యివ్వండి' అని గట్టిగా అన్నారు.

'తగినట్టే చెప్పేరు. ఆవిడ ఏమందీ?'

'అబ్బో, ఆవిడ తక్కువదా? 'మీ మందులు మాకు పనే చెయ్యలేదంది.' దాంతో మీ అన్నయ్యకు చిర్రెత్తి దులిపేశారు.'

# తలపులునున్నా?

‘దులి పెయ్యరూ మరి? గడీకోమాటా?’

‘ముందు తెగపొగిడి, ఆ తరువాత పని చెయ్యలేదంటే కోపంరాదూ? ఆ కేకలికి జడిసి సుబ్బమ్మ మరిమాటాడితే ఒట్టు’

‘మరి, రాలేదన్న మాట?’

‘ఊహు. అయినా మన కెందుకండీ వెధవ పార? మొన్న నే కొని తెచ్చేరు పరిపిం చేస్తాం’

‘అయితే, యింతకి పార ఎవరు తీసుకున్నారో తెలియలేదన్న మాట’

‘లేదండీ’

‘పారంటే జ్ఞాపక మొచ్చింది, యీ మధ్య మాయింటి ముందు కాలువ బాగుచేయించు కుందామని మేమూ ఒకళ్లదగ్గిర పార తెచ్చాంసుమా’

‘అలాగా, దీనికింత అయిందా, త్వరగా యిచ్చెయ్యండి మాణిక్యమ్మగారూ గోజులు మంచివికావు. ఇంతకి ఎవరిదగ్గర పుచ్చుకున్నారు?’

‘మాయింటికి ఎదురుగుండా, ఒకావిడ ఉందిలెండి, కొద్దిగా పళ్లు ఎత్తుగా ఉంటాయ్, ఓ కాలు యీడుస్తూ నడుస్తుంది...’

‘బుగ్గమీద కాలినమచ్చ ఉంటుంది, ఆవిడేనా?’

‘అవునవును, నీకెలా తెలుసూ?’

‘ఆవిడ సుబ్బమ్మ కూతురేనండీ?’

‘అయ్యొ, అలాగా, మరి మీరు కొనివ్వలేదుకదా, వారికి మరోపార ఎలావచ్చింది?’

‘అదే విచిత్రంగా ఉంది. మీకు యిచ్చిన పార ఎలాంటిదీ?’

‘పట్టుకొనే పిడిదగ్గిర అడ్డంగా మూడు గీతలూ...’

‘అమ్మో... అది వారు మాకిచ్చిన పారే నండీ !!!’

‘మరి నీకిచ్చిన పార ఎవరు దొంగిలించినట్టు?’

★

## స్వయంవరాలు

(13-వ పేజీ తరువాయి)

విడచి ఉండలేడురా. అమ్మమాత్రం ఉండగలదా? ఊరికే అలాగ భయపెట్టాడు’ అ నభయం ఇచ్చాడు మామయ్య. రాధాకృష్ణ పరమ సంతృప్తి చెందాడు.

మరునాడు ప్రొద్దున్న తండ్రీ కూతురుల మధ్య రగడ జరుగుతున్న విషయం గుర్తించాడు రాధాకృష్ణ. కామాక్షి ఏడుస్తోంది. అతని కేమీ అర్థమయింది గాదు. ‘సంగతేమిటు’ నడుగకుండా బయటకు పోగాడు.

అతను తిరిగి వచ్చేసరికి రత్నం కేకలు వేస్తున్నాడు.

‘ఇంతకీ నువ్వు రాధాకృష్ణను పెళ్ళాడ నంటావ్? పిచ్చి బాగా ముదిరింది. అసలు నిన్నింతవఅకూ చదివించటం నాతప్పు. మీ అమ్మ రణగోల పెడితే ఒప్పుకున్నాను. ఇప్పుడది నాకొంప తీసింది. రాజారావుతో పోతావా? వాడిని నువ్వు ప్రేమించట మేమిటి? వాడు నిన్ను నిజంగా ప్రేమిస్తున్నాడనుకున్నావా? దొంగపీనుగ. ఆశ తీరగానే వదిలేస్తాడు. పాడుకాలం! ఎంత అక్రమంగా ఉందీ వ్యవహారం’

‘ఆయ నలాంటివారు కారు నాన్నా. నన్ను స్వయంగా వచ్చి వివాహం చేసుకుంటారు మాడు. ఆ కోతిమొహాన్నెవరు కట్టుకుంటాడు?’ అనంటోంది కామాక్షి ఏడుస్తూ.

రాధాకృష్ణ తండ్రి ముందున్న సైకాలజీ పాఠం గుర్తుకొచ్చిం దతనికి. నాలికర్కరచుకున్నాడు. తన సౌందర్యానికి తానే మురిసిపోయేవాడు. ఒకమాటు డ్రామాలో వేషం వేయావలసివస్తే తనకు ‘మేక్-అప్’ అక్కర్లేదన్నారు. అటువంటి తన్ను కామాక్షి ‘కోతిమొహం’ మంది అతని ముఖ కళ మారింది. ఆశారేఖలు నిరాశారేఖలయ్యాయి. తండ్రితో పోట్లాడి ంవట మొకటే మిగులయినట్లు కనపడింది. తన కింత పరాభవం జరుగుతుందనుకోలే దతను. కామాక్షి తను కోరటమే తడవుగా కాళ్ళమీద వచ్చి వ్రాలుతుందనుకున్నాడు. కాని ఆ కలలన్నీ పగటి కలలయ్యాయి. అతనికి కామాక్షిమీద కోపం ముంచుకొచ్చింది. తక్షణం రైల్వేస్టేషనుకు బయలుదేరాడు.

అతను రైల్వేస్టేషన్ చేరుకున్న అరగంటకు కామాక్షిచెల్లెలు అతని యెదుట ప్రత్యక్షమయింది.

‘మీకీ ఉత్తరం ఇచ్చి రమ్మన్నది మా అక్కయ్య’ అనీ ఉత్తరం అందిచ్చి వెళ్ళిపోయింది. అత నాత్రంగా ఉత్తరం విప్పి చదివాడు. తను రాజారావును మనస్ఫూర్తిగా ప్రేమిస్తోందని, తన ప్రేమను రాధాకృష్ణ ధ్వంసం చేస్తున్నాడని, అలాగ చేయటం చదువుకున్న వాడికర్తవ్యం కాదని, నాన్నను ఒప్పించి ఎలాగయినా రాజారావుకు తనకు వివాహం జరిగేటట్టు చూడమని మొరపెట్టుకుంది కామాక్షి. రాధాకృష్ణ ఉత్తరం మడిచి జేబులో పెట్టాడు. మరి ఐదునిమిషాల్లో ధూమశకటం వచ్చింది. తన స్వగ్రామానికి బయలుదేరాడు.

అతని మెదడంతా ఆలోచనలతో నిండి ఉంది. తలచినపని సాగలేదు. కామాక్షిని పెళ్ళిచేసికొని మామయ్యనెత్తిమీది బరువు దింపుదా మనుకున్నాడు. కాని అక్కడ కథ అడ్డం తిరిగింది. ఇక తండ్రి అంగీకారానికి తలవంచటమే మంచిది. అతని హృదయం జానకి గుణగణాలను రూపురేఖలను పరిశీలించింది. చివరి కామెను తన అర్థాంగిగా చేసుకోవటానికి నిర్ణయించాడు.

ఇంటికి రావటంతో రాధాకృష్ణ తండ్రి ముఖం వాడి ఉండటం గమనించాడు. అందుకు కారణం తన ప్రవర్తనని ఊహించాడు.

‘చూశావురా! ఎంత పనయిందో! నిక్షేపంలాంటి సంబంధం కాస్తా ఎగిరిపోయింది. ఈ కాలపు వాళ్ళంతా ఇంతేననుకో. ఇన్నాళ్ళూ తల్లిదండ్రులు ఏది చెప్తే అది వినేవారు. ఇప్పుడో! అందరికీ స్వతంత్రం వచ్చేసింది. ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు’ అన్నారు రామయ్యగారు

‘ఎవరు నాన్నా అలాగ ప్రవర్తించింది?’

‘ఎదురుగా కనిపిస్తున్న నువ్వొకడివి. మెదడులో ఒకతె మెదల్తోంది. ఇంకా ఎంతమందో!’ రాధాకృష్ణకేమీ అర్థమయిందికాదు.

జానకి నిన్ను చేసుకోవటానికి అంగీకరించ లేదట్రా. సుందరంగారు ఆమె అభిప్రాయాన్ని కనుక్కోకుండానే నాన్నకు మాట యిచ్చారటరా. ఆయన పాతకాలం మనిషి. తండ్రి అభిప్రాయానికి సంతానం తలొగ్గుతుందని అనుకున్నారు. జానకి అంగీకరించలేదనేసరికి నాన్నకు కోపం వచ్చి ‘అప్సరసలాంటి పిల్ల మా కామాక్షి. ఆమెను తీసుకువచ్చి నా కొడుకుకు పెళ్ళి చేస్తాను’ అనన్నారుట. ఇక నీఅభిప్రాయం నెరవేరినట్టే. పంతులు రావాలి. ముహూర్తం పెట్టాలి. అంతే తరువాయి.’ అని శుభవార్తను బయటకు వదిలింది శాంతమ్మ.

రాధాకృష్ణ ఏమీ అనలేక దిగ్భ్రమ చెంది కుర్చీలో కూలబడ్డాడు.

★